క్లుప్తంగా

కామాక్షితాయి సేవలో..



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: జొన్నవాడలో కొలువైన మల్లికార్జునస్వామి సమేత కామాక్షి తాయి అమ్మవారిని కేంద్ర ఎన్నికల అధికారి శ్రీరాంకుమార్‌గౌతమ్ గురువారం దర్శించుకున్నారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి, అమ్మవార్ల తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలను ఆలయ సిబ్బంది అతిథికి అందజేశారు. ఈఓ గిరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ కోసం అష్టకష్టాలు



పొదలకూరు : మండల పరిధిలో పింఛన్ కోసం వృద్ధులు అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. మండలంలో 10,232 మంది వివిధ రకాల పింఛన్లను పొందుతున్నారు. ఈ నేపథ్యంలో వారి పింఛన్ సొమ్మును బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడంతో గురువారం పట్టణంలోని బ్యాంకులు కిక్కిరిశాయి. అయితే చాలామంది ఖాతాల్లో సాంకేతిక కారణాల వల్ల నగదు జమ కాలేదని తెలిసింది. ఎండ వేడిమికి తట్టుకోలేక చాలా మంది వృద్ధులు చెట్లనీడలో సేద తీరారు. కొందరైతే సహాయకులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ల్యాండ్ టైట్లింగ్‌ను ప్రతిపాదించింది బీజేపీనే

- భూ సమస్యలకు పరిష్కారం చూపింది సీఎం జగన్
- డీసీఎమ్మెస్ ఛైర్మన్ చలపతిరావు



కొడవలూరు: ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని ప్రతిపాదించింది మీ కూటమి పార్టీ బీజేపీయేనని, ఇది చంద్రబాబు గుర్తించాలని డీసీఎమ్మెస్ ఛైర్మన్ వీరి చలపతిరావు అన్నారు. మండలంలోని నార్తురాజుపాళెం వీసీఆర్ అతిథి గృహ ప్రాంగణంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని ప్రతిపాదించగా, రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తిరస్కరించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని బీజేపీ రాష్ట్ర ప్రతినిధి పురంధేశ్వరి ఇటీవల స్పష్టం చేశారని గుర్తుచేశారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని ఇప్పటి వరకు కేంద్రం కూడా అమలు చేయలేదని, కేవలం ప్రతిపాదన స్థాయిలోనే ఉందని తెలిపారు. అయితే చంద్రబాబు మాత్రం ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసినట్లు దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వందేళ్ల నాటి వివాదాస్పద సర్వేకు స్వస్తి చెప్పి చారిత్రక రీసర్వేకు శ్రీకారం చుట్టి రైతుల భూ సమస్యలకు పరిష్కారం చూపారన్నారు. దీంతో రైతులంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ, సచివాలయాల మండల కన్వీనర్‌లు గంధం వెంకటశేషయ్య, కొండా శ్రీనివాసులురెడ్డి, విజయా డెయిరీ డైరెక్టర్ ఐ.సునీల్‌రెడ్డి, ఎంపీటీసీ పి.అనిల్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు ఎం.రంగారెడ్డి, ఎస్.శ్రీనివాసులు, ఎం.రమేష్, నాయకులు ఎ.మోహనకృష్ణ, ఎస్.మాణిక్యరావు, ఆర్.రాజేష్‌రెడ్డి, ఎస్.రమేష్, వెంకటేశ్వర్లు, అక్కుల్‌రెడ్డి పాల్గొన్నారు.

నీటి ఎద్దడి రాకుండా చర్యలు

- ఈఓపీఆర్డీ ప్రసాద్



మనుబోలు : గ్రామాల్లో ఎక్కడా నీటి ఎద్దడి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఈఓపీఆర్డీ జీవీఎల్ఎన్ ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు అప్రమత్తంగా ఉండి తాగునీటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మోహిసినా సుల్తానా మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎండలు తీవ్రంగా ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉదయం 11 గంటలు దాటితే ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. ఓఆర్ఎస్, గ్లూకోజ్ తరచూ తీసుకోవాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో పలువురు అధికారులు సమావేశానికి గైర్హాజరయ్యారు. ఎంపీపీ వజ్రమ్మ, ఎంపీటీసీ సభ్యులు రాజేశ్వరమ్మ, వెంకటసుబ్బయ్య, ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్ ఏఈలు కార్తీక్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఏఓ జహీర్ తదితరులు పాల్గొన్నారు.

రూరల్‌ను ఆదర్శంగా నిలుపుతాం



ఎన్నికల ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి



ఆదాల ప్రసంగాన్ని ఆలకిస్తున్న జనం

- వైఎస్సార్‌సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు సిటీ: నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతామని వైఎస్సార్‌సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. 31వ డివిజన్ పరిధిలోని శివాజీకాలనీ టైలర్స్‌కాలనీ చౌటుమిట్ట, రామకోటయ్యనగర్, దళితవాడ, అంబాపురం, ఓగురుపాడు, అక్కచెరువుపాడు ప్రాంతాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో రూరల్ నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడమే తన లక్ష్యమని తెలిపారు. చంద్రబాబు ఇచ్చే మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. తన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు అవినీతికి పాల్పడలేదని, అటువంటి అవసరం కూడా తనకు లేదన్నారు. తాను కేవలం ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా తనను, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ స్రవంతి, రాష్ట్ర ఆర్య వైశ్యమహాసభ ఉపాధ్యక్షుడు జగదీష్ గుప్తా, వైఎస్సార్‌సీపీ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, వైవీ రామిరెడ్డి, పీటీ జగన్నాథం, మాళెం సుధీర్‌కుమార్‌రెడ్డి, చెన్నారెడ్డి హరిచంద్రరెడ్డి, 31వ డివిజన్ ఇన్‌చార్జులు చెన్నారెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి, బొయిళ్ల ఆదిరెడ్డి, అయిరెడ్డి సుబ్బారెడ్డి, టీవీఎస్ కమల్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించండి



8వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఖలీల్‌అహ్మద్, ద్వారకానాథ్

- వైఎస్సార్‌సీపీ నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్‌అహ్మద్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన వైఎస్సార్‌సీపీ సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆ పార్టీ నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్‌అహ్మద్ కోరారు. నగరంలోని 8వ డివిజన్‌లో నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్‌తో కలిసి గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను 99 శాతం నెరవేర్చి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శంగా నిలిచారన్నారు. రాష్ట్ర ప్రజలకు అంతకుమించి మెరుగైన సంక్షేమాన్ని అందించేందుకు నవరత్నాలు ప్లస్ మేనిఫెస్టోను తీసుకొచ్చారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిందన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా తనను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ మొగ్గళ్లపల్లి కామాక్షీదేవి, 8వ డివిజన్ ఇన్‌చార్జి దొంతాలి రఘు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాతను ఆశీర్వదించండి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న హిమబిందు

- ఆదాల హిమబిందు

నెల్లూరు సిటీ: నిరంతరం అభివృద్ధిని ఆకాంక్షించే, ప్రజల కోసం నిత్యం ఆలోచించే తన తండ్రి కుటుంబంతో కన్నా ప్రజలతోనే ఎక్కువగా గడిపారని వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి కుమార్తె ఆదాల హిమబిందు తెలిపారు. గురువారం ఆమె తన తండ్రికి మద్దతుగా రూరల్ నియోజకవర్గ పరిధిలోని 27వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హిమబిందు మాట్లాడుతూ తన తండ్రి ప్రాతినిధ్యం వహించిన ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి ప్రజలకు తెలుసునన్నారు. కొందరు రాజకీయ స్వార్థపరులు పనిగట్టుకుని లేనిపోని ఆరోపణలను తన తండ్రిపై చేస్తున్నారని మండిపడ్డారు. ఒక వ్యక్తి అందుబాటులో లేకపోతే ఇంత పెద్ద స్థాయిలో అభివృద్ధి జరిగి ఉండేదా అని ప్రశ్నించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్తగా తన తండ్రి బాధ్యతలు చేపట్టాక కేవలం 9 నెలల్లోనే కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారని వివరించారు. రాజకీయ స్వార్థం కోసం పనికి మాలిన ఆరోపణలు చేస్తున్న వారికి ఈ అభివృద్ధి కనపడలేదా అని ప్రశ్నించారు. రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి త్వరలో జరిగే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, రూరల్ ఎమ్మెల్యేగా ఆదాలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నగరాధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీసునంద, పార్టీ నగర ఉపాధ్యక్షుడు వేలూరు శ్రీధర్‌రెడ్డి, పార్టీ నాయకులు రొంపిచర్ల సుబ్బారెడ్డి, పాశం తిరుపతి, నందూరి హరితరెడ్డి, మంగమూరు భార్గవిరెడ్డి పాల్గొన్నారు.

బాబు, పవన్‌కు ఓట్లు అడిగే హక్కు లేదు



మాట్లాడుతున్న మల్లి నిర్మల

నెల్లూరు(దర్గామిట్ట): పేద ప్రజలకు బూటకపు హామీలు ఇవ్వడంతో పాటు మాయమాటలు చెప్పే చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌కు ఓట్లు అడిగే హక్కు లేదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం అధికార ప్రతినిధి మల్లి నిర్మల అన్నారు. మాగుంటలేఅవుట్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ఒక్క సీటు కూడా ఇవ్వకుండా జనసేన పార్టీ ఆఫీసును చిలక జోస్యం కేంద్రంగా మార్చుకున్న పవన్‌కళ్యాణ్ ఏ ముఖం పెట్టుకుని ఇక్కడకు వస్తున్నారన్నారు. కరోనా కష్టకాలంలో చంద్రబాబు తనయుడు లోకేశ్ ఎక్కడున్నాడని నిలదీశారు. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన వారిని గాలికొదిలేసిన పవన్‌కళ్యాణ్ రాజకీయాలకు అనర్హుడన్నారు. చంద్రబాబు వంటి దుష్టశక్తులతో పవన్‌కళ్యాణ్ జతకట్టారన్నారు. నయీమ్ వంటి దుష్టశక్తులను తయారు చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. కారంచేడు ఉద్యమ నేత కత్తి పద్మారావుకు వైఎస్సార్ సాఫల్య పురస్కారం అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిది అన్నారు. ఖలీల్ వంటి సామాన్య వ్యక్తికి సీటు ఇచ్చి పేదల పక్షపాతిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారన్నారు. అంబేడ్కర్ ఆశయ సాధకుడు జగనన్న మాత్రమేనన్నారు. నోటా కంటే తక్కువ ఓట్లు కలిగిన పవన్‌కళ్యాణ్‌ను పక్కన పెట్టుకుని చంద్రబాబు ప్రచారం చేస్తున్నారన్నారు. జిల్లాలో వైఎస్సార్‌సీపీ క్లీన్‌స్వీప్ చేయడం ఖాయమన్నారు.

15 మద్యం బాటిళ్ల స్వాధీనం

మనుబోలు : ఎన్నికల నేపథ్యంలో ఎస్సై అజయ్‌కుమార్ హైవేపై తనిఖీలు చేస్తుండగా మండల పరిధిలోని వీరంపల్లి క్రాస్‌రోడ్డు వద్ద గురువారం ఓ వ్యక్తి అక్రమంగా మద్యం తరలిస్తుండడంతో అదుపులోకి తీసుకున్నారు. మడమనూరు గ్రామానికి చెందిన పన్నెం నరసయ్య నుంచి 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అతన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

పద్య నాటక కళాకారుల ఆత్మీయ సమావేశం



నెల్లూరు(వీఆర్సీసెంటర్): సింహపురి పద్యనాటక కళాకారుల సంక్షేమ సంఘ ఆత్మీయ సమావేశాన్ని నగరంలోని జీవీకే మెమోరియల్ హస్పిటల్ వద్ద గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింహపురి పద్యనాటక కళాకారుల సంక్షేమ సంఘం పేరును ఆమోదించినట్లు సంఘ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నెల 5న నిర్వహించే సంఘ సమావేశంలో కళాకారుల కష్టాలను తెలుసుకుని, భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెంచురామయ్య, నజీర్, సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి అండగా ఉంటాం



ఆమంచర్లవాసులకు పార్టీ కండువాలు కప్పుతున్న ఆదాల

నెల్లూరు సిటీ: రూరల్ మండలం ఆమంచర్లకు చెందిన 40 కుటుంబాలు కొమ్మి శివాజీనాయుడు, చింత సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. మినీబైపాస్‌లోని తన కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మలినేని కృష్ణమనాయుడు, గడపర్తి సుబ్బరామయ్యనాయుడు, నంబూరి శ్రీనివాసులునాయుడు, గాలి అశోక్ నాయుడు, మన్నెం చెంచురామయ్యనాయుడు, బాసం కిషోర్ నాయుడు, రుద్రపాటి రామయ్య నాయుడు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆదాల మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, డేగ గంగాధర్, కాటా హరినాథ్‌రెడ్డి, వేమిరెడ్డి హరిశివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న వెంటే దళితులు



కరపత్రాలు పంపిణీ చేస్తున్న దళిత నాయకులు

నెల్లూరు సిటీ: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎక్కడకు వెళ్లినా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే తాము ఉన్నామని దళితులు చెప్పడం సంతోషంగా ఉందని దళిత నాయకుడు స్వర్ణా వెంకయ్య అన్నారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని మొగళ్లపాళెంలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో దళితులకు న్యాయం జరిగిందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, రూరల్ ఎమ్మెల్యేగా ఆదాల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బెల్లంకొండ వెంకయ్య, శ్రీనివాసులు, ఆనందరావు, వెంకటరావు, వినోద్, శేఖర్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో యువత చేరిక



పార్టీలో చేరిన వారితో ఆనం జయకుమార్‌రెడ్డి

నెల్లూరు(వీఆర్సీసెంటర్) : నగరంలోని 42వ డివిజన్‌కు చెందిన 50 కుటుంబాల టీడీపీ మద్దతుదారులు వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆనం జయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఎస్కే సిరాజ్, రసూల్‌బాషా, ఇమ్రాన్, ముక్తియార్ తదితరులు ఉన్నారు.



అమ్మప్రేమ చల్లన

అమ్మ ప్రేమ అనంతం..అమ్మ మనస్సు వెన్నెల..మండుతున్న ఎండకు అలసిన చంటిబిడ్డకు ఓ చిరు వ్యాపారి తన దుకాణంలోనే ఊయలకట్టి సేదతీర్చింది. ఓ వైపు పనస పండ్ల వ్యాపారం సాగిస్తూ.. మరో వైపు బిడ్డను లాలిస్తూ చల్లని ప్రేమను పంచింది. ఈ దృశ్యం నగరంలోని ట్రంకురోడ్డులో గురువారం మధ్యాహ్నం కనిపించింది.

–సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు

కార్మికుల సేవలు ఎనలేనివి



పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న వాకర్స్

నెల్లూరు(బృందావనం): నగర ప్రజల ఆరోగ్యం కోసం శ్రమశక్తితో రేయింబవళ్లు శ్రమించే మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివని వాకర్స్ ఇంటర్నేషనల్ –2022 ట్రెజరర్ నలుబోలు బలరామయ్యనాయుడు తెలిపారు. పొదలకూరు రోడ్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జెడ్పీవాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొదలకూరు రోడ్డు ప్రాంతంలో విశిష్ట సేవలందిస్తున్న ముగ్గురు పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. నగరవాసుల ఆరోగ్యం కోసం కార్మికులు తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం ప్రాధాన్యతను, కార్మికుల స్థితిగతులను వివరించారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సీహెచ్ భాస్కరరెడ్డి, అధ్యక్షుడు ఎం సుధాకర్‌రెడ్డి, కోశాధికారి చెంచయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి రాజగోపాల్, సుబ్బారెడ్డి, మహిళా కార్యదర్శి మేరీ బ్లెస్సింగ్టన్, ఉపాధ్యక్షులు హరిసుధ, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు అండగా వైఎస్సార్‌సీపీ



42వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నేహారెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ముస్లింలకు అన్ని విధాలా వైఎస్సార్‌సీపీ అండగా నిలుస్తోందని ఆ పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆమె తన తండ్రికి మద్దతుగా 42వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్ సతీమణి నసీమా, స్థానిక కార్పొరేటర్ షేక్ కరిముల్లా, నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా నేహారెడ్డి మాట్లాడుతూ ముస్లింల సంక్షేమంతో పాటు వారి హక్కులను పరిరక్షించేందుకు జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ముస్లింలు వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలిచి నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా ఖలీల్‌అహ్మద్, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. డివిజన్ పార్టీ ఇన్‌చార్జి షస్తక్ జాహిద్, నాయకులు అహ్మద్, ఖాసింబాషా, ఖాదర్‌బాయ్, సంధాని, మహిళా నేతలు మొయిళ్ల గౌరి, కే జ్యోతి, మాధవివర్మ, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

- నగరంలోని 9వ డివిజన్‌లో వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వంగాల శ్రీనివాసులురెడ్డితో కలిసి నేహారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. నెల్లూరు ఎంపీగా తన తండి విజయసాయిరెడ్డి, నెల్లూరు ఎమ్మెల్యేగా ఖలీల్‌అహ్మద్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు తనూజారెడ్డి, సురేష్, అనిల్, ఉమ, రామిరెడ్డి, ఏ జగన్, శ్రీధర్, శ్రీనివాసులురెడ్డి, వెంకటేష్, మాల్యాద్రి, బ్రహ్మయ్య, బాలాజీ, మొయిళ్ల గౌరి, జ్యోతి, మాధవివర్మ, పద్మావతి పాల్గొన్నారు.



9వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నేహారెడ్డి